జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 25 జూన్ 2025 పేజీలు : 10



# ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో లేకుంటే కఠిన చర్యలు



- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ
- ఆస్పత్రి సూపర్డెంట్ అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్
- మూడు కోట్ల వ్యయంతో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం

# స్థానిక ఎన్నికల్లో ఓటర్లకు డబుల్ ధమాకా!?





- దసరా దీపావళి పండుగ సమయాల్లో రానున్న ఓట్ల పండుగ....?
- పండగ సమయాల్లో ఎన్నికలంటే పోటీదారుల్లో ఆందోళన
- అన్నీ కలిసి వస్తే మరో మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు
- కాంగ్రెస్ పార్టీకి కత్తిమీద సాములాగా మారనున్న ఎన్నికలు

4

*తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఓటర్లకు డబుల్ ధమాకా కలిగేలా చేయనున్నాయి. రానున్న దసరా దీపావళి పండగల సమయంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లుగా తెలుస్తుంది. దీనితో ఓటర్లకు దసరా దీపావళి పండగల ఖర్చులన్నీ ఎన్నికల్లో ఓట్ల రూపంలో రాబట్టుకునే అవకాశం ఏర్పడనున్నది. ఈ పరిస్థితులు ఎన్నికల ఖర్చులు భరించలేని అభ్యర్థులకు ప్రాణ సంకటంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు కత్తిమీది సామలాగా  మారనున్నాయి.  రాష్ట్రంలో అధికారంలో ఉండడంతో మెజారిటీ స్థానిక సంస్థలలో గెలువాల్సిన అవసరం ఏర్పడింది. కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలకు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. గతంలో మెజారిటీ స్థానాలను అప్పటి బి ఆర్ ఎస్ పార్టీ గెలుచుకుని తమ పట్టును నిలుపుకున్నది.*

# రెండేళ్ల తర్వాత... తెరుచుకున్న సర్కార్ బడి...!



విద్యార్థులు లేక రెండేళ్లుగా మూతబడిన సర్కారు బడి ఈ విద్యా సంవత్సరం పదిమంది విద్యార్థులతో తిరిగి తెరుచుకుంది మిర్యాలగూడ మండలం రుద్రారం ప్రాథమిక పాఠశాలను పదిమంది విద్యార్థులతోమంగళవారం మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ ప్రారంభించారు.గత రెండు సంవత్సరాలుగా ఈ పాఠశాలలో నమోదు శాతం సున్నా ఉండగా..

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలి



- టిబి ముక్త్ భారత్ కింద టిబి, (క్షయ) నివారణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్
- వనమహోత్సవం కింద నాటే మొక్కలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష

# రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం త్వరగా పూర్తి చేయాలి





టి బి ముక్త్ భారత్ కింద టిబి, (క్షయ) నివారణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్

వనమహోత్సవం కింద నాటే మొక్కలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష

**నల్గొండ జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):** భూ భారతి లో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, టి బి ముక్త్ భారత్ కింద టిబి, (క్షయ) నివారణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో క్షయ వ్యాధి నివారణకుతీసుకోవాల్సిన చర్యల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని చెప్పారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రత కార్యక్రమాలు పెంచాలన్నారు. ఎరువులకు ఇబ్బంది లేకుండా చూడాలని వ్యవసాయ అధికారిని, ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం చేయాలని హౌసింగ్ పి డి ని ఆదేశించారు. వనమహోత్సవం కింద నాటే మొక్కలు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఆన్ లైన్ ద్వారా హాజరైన రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ సంవత్సరం నిర్వహించే వనమహోత్సవం పై విస్తృత ప్రచారం నిర్వహించాలని, సమూహాలుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, ఒక రోజు ఒక శాఖ ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని, వనమహోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మంత్రులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని, జిల్లాకు ఎవరైనా అతిథులు వచ్చినప్పుడు తప్పనిసరిగా మొక్కలు నాటేలా ఏర్పాటు చేయాలని, అన్ని పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల్లో మొక్కలు నాటాలని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మొక్కలు అధికంగా నాటాలని, ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని, ప్రముఖులు మొక్కలు నాటే స్థలాన్ని ముందే గుర్తించాలని, రహదారికి ఇరువైపులా నాటే మొక్కలు, రహదారికి ఇరు వైపులా, అలాగే మీడియన్ లో పొడవైన మొక్కలు నాటాలని, అడవుల్లో జంతువులు, పక్షుల కి ఆహారంగా వచ్చే పండ్ల మొక్కలు నాటాలని, వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కలెక్టర్లది ముఖ్యపాత్ర అని అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గృహ నిర్మాణ ,వ్యవసాయ ,రెవెన్యూ ,సీజనల్ వ్యాధులు, టి బి నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రత్యేకించి జిల్లా కలెక్టర్లు ఈ పథకం కింద పట్టణ స్థాయిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ను సమీక్షించాలని, అలాగే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు, ఇసుక, బిల్లులు, పురోగతి తదితర అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సి ఎస్ ఆదేశించారు. వ్యవసాయం కింద రైతు భరోసా, ఎరువుల నిర్వహణను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎరువులు ఇతర జిల్లాలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయించాలని, ఆయిల్ పామ్ తోటల లక్ష్యాలను సాధించాలని చెప్పారు. వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులందరూ హాజరయ్యేలా చూడాలని, లక్ష్యానికి మించి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ తో పాటు, ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలని అన్నారు. అలాగే టి బి ముక్తి భారత్ కింద ప్రజలు టి బి వ్యాధి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పారు. రాష్ట్ర స్థాయి నుండి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కాగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, జిల్లా అటవీశాఖాధికారి రాజశేఖర్, గృహనిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, హార్టికల్చర్ డి డి అనంత రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# రైతు భరోసా సంబరాలలో పాల్గొనందుకు వెళ్ళిన జిల్లా రైతులు

రైతులు వెళ్తున్న వాహనానికి జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జూన్ 24(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా ప్రవేశ పెట్టిన "రైతు భరోసా" పథకం కింద కేవలం 9 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న "రైతు భరోసా సంబరాలలో" పాల్గొనేందుకు జిల్లా నుండి బయలుదేరి వెళుతున్న రైతుల వాహనాలకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 200 మంది రైతులు జిల్లా నుండి హైదరాబాదులో నిర్వహిస్తున్న "రైతు భరోసా" రైతు సదస్సుకు హాజరయ్యేందుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి అనంతరెడ్డి ,వ్యవసాయ తదితరులు, హాజరయ్యారు

# ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయం ఆర్డీఓ సూర్యనారాయణ



**కోదాడ రూరల్ 24 (ప్రజా జ్యోతి)** కోదాడ రూరల్ కాపుగల్లు గ్రామం ప్రభుత్వ బడుల బలోపేతానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం కోదాడ మండల పరిధి కాపుగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 2025 విద్యా సంవత్సరం పదో తరగతి వార్షిక ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటిన నలుగురు విద్యార్థులకు గ్రామానికి చెందిన మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు తన తల్లిదండ్రులు సుబ్బారావు, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం నగదు బహుమతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు ఆర్డీఓను శాలువతో సత్కరించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ముత్తవరపు రామారావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నల్లూరి రవి, నంబూరి లక్ష్మయ్య, వెంకటేశ్వర్‌రావు, వీరపునేని కొండయ్య, జిల్లెపల్లి శ్రీనివాస్, బడిశ నరసింహారావు, హనుమంతరావు, అన్నబత్తుల రామయ్య, సుబ్బారావు, కాసాని బాలేబోయిన సతీశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాపుగల్లుకు వంద ఎల్ఈడీ వీధిలైట్లు బహూకరణ



**కోదాడ టౌన్,జూన్ 24 (ప్రజా జ్యోతి):** కోదాడ మండల పరిధి కాపుగల్లు గ్రామ వాసి, బీఆర్ఎస్ నాయకుడు దొంతగాని అప్పారావు గ్రామానికి రూ.లక్ష విలువ గల 100 ఎల్ఈడీ వీధిలైట్లు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టణాలకు ధీటుగా పల్లెలు అభివృద్ధి సాధిస్తే, రెండేండ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పల్లెలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయన్నారు. ఇప్పటికైనా పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి సారించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా బోసుబాబు, గోపి, కాసాని గోపి, శ్రీను, వెంకటనారాయణ, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, నరేశ్, సీతారాములు పాల్గొన్నారు.

# కల్లేపల్లి బంగారు మైసమ్మ దేవాలయం వద్ద ముగిసిన వేలం పాటలు

**48లక్షల 66వేల రాబడి**

**దామరచర్ల, జూన్ 24,( ప్రజాజ్యోతి ):** మండలంలో ప్రసిద్ధిగాంచిన కల్లేపల్లి గ్రామంలో వేంచేసియున్న బంగారు మైసమ్మ తల్లి దేవస్థానం వద్ద పలు విక్రయాలు,సేకరణలు జరిపేందుకు మంగళవారం నిర్వహించిన బహిరంగ వేలం పాటలు ముగిశాయి. ఈ వేలం పాటల ద్వారా దేవాలయానికి 48 లక్షల 66 వేల రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. 2025జులై 1నుండి 2026జూన్ 31వరకు సంవత్సరం కాలపరిమితి లో కొబ్బరికాయలు విక్రయించే హక్కును కల్లెపల్లికి చెందిన మాలోత్ వినోద్ 17 లక్షల 30 వేలకు దక్కించుకున్నారు. దున్నపోతులను సేకరించేందుకు ధీరావత్ వాగ్యా 19 లక్షల 30 వేలకు, లడ్డు ప్రసాదాలు విక్రయించేందుకు ధీరవత్ నెహ్రూ నాయక్ 5,75,000 లకు, తలనీలాలు సేకరించేందుకు త్రిపురారానికి చెందిన ఏ చంద్రశేఖర్ 2,20,000 లకు, కొబ్బరి చిప్పలు సేకరించేందుకు మాలోతు జనార్ధన్ 2 లక్షల పదివేలు, పూలదండలముకునేందుకు మాలోత్ నెహ్రూ నాయక్ 2 లక్షల ఒక వెయ్యి రూపాయలకు హక్కులు దక్కించుకున్నట్లు ఈఓ తెలిపారు.



గత సంవత్సరం జాతర ఉన్న నేపథ్యంలో గత వేలం పాటల ద్వారా వచ్చిన ఆదాయం కంటే 56 వేల రూపాయలు ఈసారి తగ్గినట్లు తెలిపారు. పోలీస్ బందోబస్తు మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ధీరవత్ దస్రు నాయక్, కమిటీ సభ్యుడు మాలునాయక్, మాజీ చైర్మన్ పాచ్చు నాయక్, మాజీ సర్పంచ్ మాలోతు జనార్ధన్, పూజారులు వెంకటేశ్వర్లు నాయక్, రామ్మోహన్, కోటేష్, రవి, ఎర్రనాయక్, లింగా నాయక తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సొంతింటి కలే లక్ష్యం

**-నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం**

**నిడమనూరు,జూన్ 24(ప్రజాజ్యోతి):** నిరుపేదలకు సొంతింటి కలే లక్ష్యమని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు.మంగళవారం మండలంలోని మార్లగడ్డ క్యాంపు గ్రామంలో నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి గారి సహకారంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు ప్రతి నిరుపేద కుటుంబానికి వెలుగు నింపుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రం అందజేశారు . అదేవిధంగా మండలంలోని పార్వతీపురం గ్రామ పంచాయతీ కార్యాలయానికి సొంత ఖర్చుతో కుర్చీలు నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతిసత్యం బహుకరించారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా శ్రీనివాసరెడ్డి,పిసిసి డెలికేటెడ్ ముంగి



శివ మారయ్య గారు, గ్రామ కార్యదర్శి బెజవాడ సతీష్, ఉమ్మడి వల్లభ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు ఉమ్మడి ఆనంద్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సభావత్ శ్రీను, ఇంజం ప్రతాప్ రెడ్డి, ధారవత్ భాస్కర్, సభావత్ నగేష్, గోవిందు, రాము, వెంకటరెడ్డి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయం దండుగ కాదు...పండగ

**రైతు భరోసా విజయోత్సవ సంబరాల్లో చేసుకున్న అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**అనంతగిరి, జూన్ 24( ప్రజా జ్యోతి):** అనంతగిరి మండల కేంద్రంలో మంగళవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు విజయోత్సవ సంబరాలు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద నిధులు రైతుల ఖాతాలో విడుదల చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని మండలంలోని రైతులు మరియు పార్టీ నాయకులు ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే, సోనియాగాంధీ గాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు అనంతరం రైతులందరు ప్రజా ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తంచేశారు, ఈ సందర్భంగా అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కేవలం18 నేలలో రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు బోనస్లు అందించిన ఏకైక ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని వారు వ్యాఖ్యానించారు. ఈ




కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దేగా కొండయ్య, అనంతగిరి మాజీ ఎంపిటిసి ఈదుల కృష్ణయ్య, గొండ్రియల మాజీ పిఏసిఎస్ చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి, మండల కార్యదర్శి గద్దె రామారావు, పాలవరం గ్రామ శాఖ రామకోటయ్య గౌడ్, కానాపురం గ్రామ శాఖ కనకాల వీరయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు రాజీవ్ నాయక్, కొత్త గోల్ తండా గ్రామ శాఖ బానోతు వేణు, కత్రం నాగేందర్ రెడ్డి, మందపల్లి వెంకటేశ్వర్లు, భూక్య నారాయణ, సుక్య నాయక్, వెంకటేశ్వర్లు, హరిబాబు మరియు వివిధ హొదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

# కరుడుగట్టిన కాంగ్రెస్ వాది దామోదర్ రెడ్డి

**ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

**మాజీ మంత్రి దామోదర్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ దయాకర్...**



**తుంగతుర్తి, జూన్ 24,(ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే కరుడుగట్టిన కాంగ్రెస్ వాది దామోదర్ రెడ్డి అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. మంగళవారం తుంగతుర్తిలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో కలిసి మాట్లాడారు. నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన మాజీ మంత్రి దామోదర్ రెడ్డి తనకు తండ్రిలా అండగా నిలిచారని, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు అండగా ఉంటానని, తనకు రాజకీయ ఓనమాలు నేర్పిన ప్రాంతం తుంగతుర్తి అని, ఈ తుంగతుర్తి ప్రాంతాన్ని ఎప్పటికీ మర్చిపోనని, కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తానని, ఈ ప్రాంత అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ, సహకారాలు అందిస్తానన్నారు. మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.... అద్దంకి దయాకర్ తన కొడుకు లాంటివాడని, కాంగ్రెస్ పార్టీకి అద్దంకి దయాకర్ సేవలు ఎంతో ఉపయోగమని, మునుముందు మంత్రి పదవితో పాటు ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. త్వరలో ఎమ్మెల్సీ పదవి వచ్చిన దయాకర్‌కు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం చేస్తామన్నారు. అనంతరం దామోదర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారి వెంట ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, నాయకులు గుడిపాటి నర్సయ్య, దొంగరి గోవర్ధన్, కొండ రాజు, పెండెం రామ్మూర్తి, రామడుగు నవీన్ చారి, అనిల్ క్యాస్ట్రో, టైగర్ వెంకన్న, ప్రభు తదితరులు ఉన్నారు.

# ఇస్త్రీ షాపుల నూతన కమిటీ ఎన్నిక

**చిట్యాల జూన్ 24(ప్రజా జ్యోతి)బి** చిట్యాల పట్టణ ఇస్త్రీ,డ్రై క్లీనింగ్ షాపుల యూనియన్ సమావేశం జరిపి నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య తెలిపారు. పట్టణ కేంద్రంలో మంగళవారం నాడు జరిగిన సమావేశంలో



యూనియన్ నూతన అధ్యక్ష, కార్యదర్శి లుగా అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలిపారు.అదే విధంగా సంఘం గౌరవ సలహాదారులుగా పైళ్ల ఆశయ్య, గౌరవ అధ్యక్షులు గా చెర్కు పెద్దులు, ఉపాధ్యక్షులుగా పాలమాకుల అర్జున్, నలపరాజు శేఖర్, సహాయ కార్యదర్శిగా అమరోజు రాములు, బండగోని వెంకన్న, కోశాధికారిగా ఐతరాజు సైదులు, కార్యవర్గ సభ్యులుగా నా మనంది అంజయ్య, దామనూరు వెంకన్న, ఐతరాజు సత్తయ్య, వెలిమినేటి అంజయ్య, గుండెగోని సత్తయ్య లు ఎంపికైనట్లు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో ఓటర్లకు డబుల్ ధమాకా

**దసరా దీపావళి పండుగ సమయాల్లో రానున్న ఓట్ల పండుగ..?**

**పండగ సమయాల్లో ఎన్నికలంటే పోటీదారుల్లో ఆందోళన**

**అన్నీ కలిసి వస్తే మరో మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు**

**కాంగ్రెస్ పార్టీకి కత్తిమీద సాములాగా మారనున్న ఎన్నికలు**




**సంస్థాన్ నారాయణపురం, జూన్ 24, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఓటర్లకు డబుల్ ధమాకా కలిగేలా చేయనున్నాయి. రానున్న దసరా దీపావళి పండగల సమయంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్నట్లుగా తెలుస్తుంది. దీనితో ఓటర్లకు దసరా దీపావళి పండగల ఖర్చులన్నీ ఎన్నికల్లో ఓట్ల రూపంలో రాబట్టుకునే అవకాశం ఏర్పడనున్నది. ఈ పరిస్థితులు ఎన్నికల ఖర్చులు భరించలేని అభ్యర్థులకు ప్రాణ సంకటంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు కత్తిమీది సామలాగా మారనున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉండడంతో మెజారిటీ స్థానిక సంస్థలలో గెలువాల్సిన అవసరం ఏర్పడింది. కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలకు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. గతంలో మెజారిటీ స్థానాలను అప్పటి బి ఆర్ ఎస్ పార్టీ గెలుచుకుని తమ పట్టును నిలుపుకున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం మార్పిడి జరిగినందున ఎక్కువ స్థానాలను తమ ఖాతాలో వేసుకోవాల్సిన అవసరం కాంగ్రెస్కు ఏర్పడింది. సమయానికి ఎన్నికల నిర్వహించలేదని, మాజీ సర్పంచులనే ఇన్చార్జిలుగా పెట్టాలని పలువురు మాజీ సర్పంచులు, 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కొందరు బీసీ సంఘాల నేతలు హైకోర్టులో కేసులు వేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు ఇటు ప్రభుత్వాన్ని, అటు ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించడం తో ప్రభుత్వం నెలరోజుల సమయాన్ని అడిగింది. రిజర్వేషన్ లను కొలిక్కి తెస్తామని అభ్యర్థించింది. ప్రభుత్వ నిర్ణయం తర్వాత ఎన్నికలు నిర్వహించడానికి రెండు నెలల సమయం పడుతుందని ఎన్నికల కమిషన్ హైకోర్టుకు వివరించింది. దీనితో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించడానికి మూడు నెలల సమయం పట్టి అవకాశాలు కనిపిస్తున్నాయి. మూడు నెలల సమయం లోనే దసరా దీపావళి పండుగలు వస్తున్నాయి. ఆ సమయాల్లో ఎన్నికలు జరపడం అంటే పోటీదారులు ఓటర్లకు పండగల ఖర్చులు మొత్తం భరించాల్సిన పరిస్థితులు ఏర్పడనున్నాయి. అందుకే ఓటర్లు దసరా దీపావళి డబుల్ ధమాకాను అందుకోనున్నట్లుగా తెలుస్తుంది. బాగా డబ్బు ఉండి ఖర్చు పెట్టే స్తోమత ఉన్నవారే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయని, డబ్బులు ఖర్చు పెట్టలేని పోటీదారులు ఆందోళన చెందుతున్నట్లుగా తెలుస్తుంది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావాహులు మాత్రం పండగల సమయాల్లో ఎన్నికలంటే తమకు ముందు నుయ్యి ఈ వెనక గొయ్యి లాగా పరిస్థితులు మారనున్నట్లుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఓటర్లకు మాత్రం ఈ ఎన్నికల్లో భారీగా తాయిలాలు అందే అవకాశం ఉందని, వారికి పండుగ ఖర్చులు కలిసి వచ్చే అంశంగానే ఉంటుందని ప్రచారం జరుగుతుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా..!ంరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే హామీలు ఇచ్చింది. అందుకు తగ్గట్టుగా బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై స్పష్టతను ఇచ్చిన తర్వాతే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తుంది. అన్నీ కలిసి వస్తే బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుంది. ఆశావాహులకు అడ్డంకిగా ముగ్గురు పిల్లల నిబంధన స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తులు రెండు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆ నిబంధన ను అలాగే అమలు చేస్తూ వచ్చారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడ ప్రభుత్వం ముగ్గురు పిల్లల నిబంధన ను ఎత్తివేశారు. ఎంతమంది పిల్లలు ఉన్నా పోటీ చేసే అవకాశాన్ని కల్పించారు. తెలంగాణలో మాత్రం ఆ నిబంధనలో ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో గ్రామాలలో ప్రజలకు సేవ చేస్తూ ఉన్న కొందరికి ఈ నిబంధన అడ్డంకి గా మారిందని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు అభిప్రాయపడుతున్నారు. జనాభా నియంత్రణ కోసం అప్పట్లో ఈ నిబంధనలను ప్రభుత్వాలు తీసుకువచ్చాయి. కానీ నేడు జనాభాను నియంత్రించాల్సిన అవసరం లేదని ప్రభుత్వాలే అభిప్రాయపడుతున్నాయి. అందుకే తెలంగాణలోనూ ఈ నిబంధనలను తొలగించాలని, అందరికీ పోటీ చేసే అవకాశాలు కల్పించాలని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు కోరుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1746 గ్రామపంచాయతీలు, 71 జెడ్పీటీసీలు 762 ఎంపీటీసీలు, 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు, 17 జెడ్పీటీసీలు, 177 ఎంపీటీసీలు, ఆరు మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి.

## ఇచ్చిన మాట నిలుపుకున్న సర్కార్....

**రైతు భరోసా నిధులతో రైతుల కళ్లలో ఆనందం ...!**

**కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి**



**మిర్యాలగూడ, జూన్ 24(ప్రజాజ్యోతి):** ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులను శరవేగంగా విడుదల చేయడం తో రైతుల కళ్ళలో ఆనందం చూస్తున్నామన్నారు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి మంగళవారం రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మిర్యాలగూడ రైతు వేదిక వద్ద రైతులతో కలిసి రైతు భరోసా సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతులందరికీ రైతుబంధు నిధులు విడుదల చేసి రైతుల శ్రేయస్సు ముఖ్యమని మరొకసారి రుజువు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీని దేశంలో ఏ పార్టీ కూడా రైతు శ్రేయస్సు కోసం ఇంత పెద్దమొత్తంలో డబ్బు ఖర్చు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల కోసం రైతుల అభివృద్ధి కోసం కట్టుబడిందని, ఇచ్చిన 6 గ్యారంటీలను అతి తక్కువ కాలంలోనే అమలు చేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసి మరొకసారి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి నిరూపించుకుందన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ కేతువత్ శంకర్ నాయక్ ల ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరు బసవయ్య గౌడ్, డిప్యూటీ తహసీల్దార్, మాజీ సర్పంచ్ జంగిలి లింగయ్య యాదవ్, రైతులు జెట్టి వెంకటయ్య, పర్వతం ఎల్లయ్య, బిక్షపతి, కృష్ణ, కారంపూడి రవి, దీరావత్ సైదా నాయక్, స్వామి నాయక్ ఏవోలు ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు భరోసా వారోత్సవాలు



**చింతలపాలెం జూన్ 24 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని రైతు వేదిక లో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు భరోసా వారోత్సవాల్లో భాగంగా ఘనంగా సంబరాలు నిర్వహించారు. రైతు భరోసా పథకం అమలులో భాగంగా చింతలపాలెం మండలం లో రైతు భరోసా పథకం క్రింద 9,103 మంది రైతులు లబ్ధి పొందారని. మొత్తం 11,48,48,193 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ అయినట్టు మండల వ్యవసాయ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సంబరాల్లో భాగంగా రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శశాంక్, వ్యవసాయ విస్తరణ అధికారి సంధ్య, ప్రజా ప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి

**చందుపట్లలో రైతు భరోసా సంబరాలలో పాల్గొన్న కలెక్టర్: ఇలా త్రిపాఠి**

**రైతుల ఖాతాలలో రైతు భరోసా జమ**



**నకిరేకల్ జూన్ 24 (ప్రజా జ్యోతి)బీ** రైతుల సంక్షేమం లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలలో తొమ్మిది రోజులలో 9వేల కోట్ల రూపాయలను జమ చేసిన సందర్భంగా మంగళవారం నాడు రైతు భరోసా సంబరాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో రైతు వేదికలో రైతులతోపాటు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొని మాట్లాడుతూ రైతు భరోసా రైతుకు వ్యవసాయా పెట్టుబడి కి యంతో చేయూతనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రవణ్,ఆర్డీవో వై అశోక్ రెడ్డి,ఇతర అధికారుల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దొంగతనాల కేసును ఛాలెంజ్‌గా తీసుకొని చేదించిన మల్లేపల్లి ఎస్సై రమేష్ నాయక్.





గొర్రెల మేకల షెడ్ లలో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు అంతర్ జిల్లా నిందితులని అరెస్టు చేసిన కొండమల్లేపల్లి పోలీసులు.

**మల్లేపల్లి,జూన్ 24, (ప్రజా జ్యోతి):** మల్లేపల్లి ఎస్సై రమేష్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం తేది 06.06.2025 నాడు రాత్రి 12.30 గంటల సమయంలో కొండమల్లేపల్లి మండలంలో గుమ్మడవెల్లి గ్రామ శివారు రోడ్డు పక్కన గల మేకల షెడ్డులో 10 మేకలను ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయనైనది. ఇట్టి కేసును చాలెంజింగ్ తీసుకొని ఇంచార్జ్ సి ఐ కొండమల్లేపల్లి, ఆధ్వర్యంలో ఎస్ ఐ కొండమల్లేపల్లి, ఐడి పార్టి వారి సిబ్బంది సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా మల్లేపల్లి చౌరస్తాలో వాహనాల తనిఖీలు భాగంగా అనుమానాస్పదంగా కనిపిస్తున్న ముగ్గురిని విచారించగా కొండమల్లెపల్లి తో పాటు నాంపల్లిలో రెండు కేసులు మరియు గుర్రంపొడ్ పరిధిలో ఒక కేసులలో మేకలను గొర్రెలను దొంగతనం చేసినారని మొత్తం 4 కేసులలో నేరం ఒప్పుకోవడం జరిగినది.మరియు వారు దొంగిలించిన గొర్రెలు మేకలు అమ్మడం ద్వారా వచ్చిన మొత్తం 2,20,000 నగదును స్వాధీనం పరచుకొని వారిని రిమాండ్ కు తరలించడం జరిగినది. ఇట్టి కేసును శ్రమించి చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించిన కొండమల్లేపల్లి ఎస్ఐ వారితో పాటు వారి క్రైమ్ సిబ్బంది హేము నాయక్, జి భాస్కర్ మరియు నవీన్ రెడ్డి లను ఇన్చార్జ్ సిఐ అభినందించడం జరిగింది. నిందితుల వివరాలు : ఏ 1: ఆంగోత్ గోపీచంద్ తండ్రి రవి, వయసు 19 సం ఏ2: పొడిపాటి స్టాలిన్ అలియాస్ సాయి చరణ్ తండ్రిరాజు వయస్సు 19 సం ఏ 3: ఉడుత శివ తండ్రి వెంకటేష్ వయస్సు 19 సంవత్సరాలు ఇంకొక నిందితుడు బాల నేరస్తుడు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

**అనంతగిరి, జూన్ 24( ప్రజా జ్యోతి):**ఎప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి) కోరారు. మంగళవారం అనంతగిరి మండల కేంద్రం తో పాటు చనుపల్లి, త్రిపురవరం, పాలారం, కిష్టాపురం, ఖానాపురం, అమీనాబాద్ గ్రామాలలో స్వచ్ఛందంగా నిర్వహించిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర లో మాట్లాడారు. ఈ సందర్భంగా సహజసిద్ద పద్ధతులతో వ్యవసాయం చేయవచన్నారు తెలిపారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో భూసారం దెబ్బతిన్నదన్నారు. భూసారం పెరగాలంటే పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనుము, పిల్లి పెసర సాగు చేయాలని, పశువుల ఎరువు వేయాలని, జీవామృతం వాడాలన్నారు. ఎలాంటి పెట్టుబడి లేకుండా సాగు చేయవచన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. ప్రతి రైతు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుండి ఒక అర



ఎకరం లేదా ఒక పెద్ద మడిలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. ప్రస్తుతం వేప గింజలను సేకరించుకోవాలని, పంటపై ఎలాంటి పురుగులు ఆశించిన వేప గింజల కాషాయం తో నివారించుకోవచన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులు ప్రపంచ శాంతికి విఘాతం

**నాంపల్లి, జూన్,24(ప్రజా జ్యోతి):**జూన్ 13నుండి ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేపడుతున్న దాడులు ప్రపంచశాంతికి విఘాతం కలిగిస్తాయని సిపిఐ(ఎం)మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరాన్ పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు వత్తాసు పలకడమే కాకుండా అమెరికా ప్రత్యక్ష యుద్ధానికి పూనుకోవడాన్ని యా వత్తు ప్రజానీకం వ్యతిరేకించాలన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి.




ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. యుద్ధాలు ఆపకపోతే ఆయా దేశాల వనరులు లావాదేవులు దెబ్బతింటాయని అమాయకమైన ప్రజలు నష్టపోతారని ఆయన అన్నారు. ట్రంప్ విధానాలను వ్యతిరేకిస్తూ అమెరికాలో వేలాది మంది ర్యాలీ నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాలన్ని అమెరికా దుష్చర్యలను నిరసిస్తున్నారు. ఇప్పటికైనా యుద్ధాన్ని ఆపి శాంతి నెలకొల్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, గడ్డం గురుమూర్తి, వెంకటయ్య, శంకర్,సైదులు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులతో రైతుల కళ్లలో ఆనందం

: రైతు సహకార సంఘం చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి



**మల్లేపల్లి, జూన్ 24,(ప్రజాజ్యోతి):** కొండమల్లేపల్లి రైతు వేదికలో జరిగిన రైతు సంబరాల కార్యక్రమంలో డాక్టర్ వేణు రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులను శరవేగంగా విడుదల చేయడం తో రైతుల కళ్ళలో ఆనందం చూస్తున్నామన్నారు టిపిసిసి సభ్యులు కొండమల్లేపల్లి రైతు సహకార సంఘం చైర్మన్ డాక్టర్ వేణుధ రెడ్డి అన్నారు.మల్లేపల్లి రైతు వేదిక వద్ద రైతులతో కలిసి రైతు భరోసా సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతులందరికీ రైతుబంధు నిధులు విడుదల చేసి రైతుల శ్రేయస్సు ముఖ్యమని మరొకసారి రుజువు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీని దేశంలో ఏ పార్టీ కూడా రైతు శ్రేయస్సు కోసం ఇంత పెద్దమొత్తంలో డబ్బు ఖర్చు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతుల కోసం రైతుల అభివృద్ధి కోసం కట్టుబడిందని, ఇచ్చిన 6 గ్యారంటీలను అతి తక్కువ కాలంలోనే అమలు చేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసి మరొకసారి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి నిరూపించుకుందన్నారు. దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం మల్లేపల్లి మండల అధ్యక్షులు లాలునాయక్ రైతు సహకార సంఘం డైరెక్టర్లు,సీఈఓ తిరుపతి రెడ్డి,ఏవోలు,ఏఈవోలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈరటి సావిత్రమ్మకు నివాళులర్పించిన కాటం వెంకన్న



**చిట్యాల జూన్ 24(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామానికి చెందిన ఈరటి సావిత్రమ్మ(75) మంగళవారం నాడు అనారోగ్యంతో మరణించగా ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకటేశం అనంతరం ఆమే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుసురి సైదులు, సాగర్ల నాగరాజు,ఇరేటి అర్జున్, గురు యాదయ్య,శ్రీశైలం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో మిషన్ పరివర్తన కార్యక్రమం

**విద్యార్థులకు మాదకద్రవ్యాల పై అవగాహన**




**చిట్యాల జూన్ 24(ప్రజా జ్యోతి)బీ** మాదకద్రవ్యాలు వాడకం వలన నేర ప్రవృత్తి పెరిగే అవకాశం ఉందని చిట్యాల ఎస్సై అమ్రిన్ నసీహ అన్నారు. మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చిట్యాల పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు విద్యార్థిని విద్యార్థులతో మిషన్ పరివర్తన పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఐ హాజరై మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడడం వల్ల ఎన్నో దుష్ప్రభావాలు లోన్ అవుతారని అన్నారు. ముఖ్యంగా మారకద్రవ్యాల పట్ల విద్యార్థులు ఎంతో జాగ్రత్తగా ఉండాలని వీటి వలన అనేక రకమైన మానసిక శారీరకపరమైనటువంటి అనారోగ్య సమస్యలు ఏర్పడి ప్రాణహాని కూడా జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వం మాదకద్రవ్యాల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించేలా చర్యలు తీసుకుంటుందని ఎవరైనా మానక ద్రవ్యాలు కలిగి ఉంటే వెంటనే పోలీస్ కు తెలియజేయాలి అని సూచించారు అనంతరము పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోగి కార్ మాధవి మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం పాఠశాల విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిని చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకన్న ఉపాధ్యాయులు చిలక రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తొలకరి కి ముందుగానే రైతు భరోసా ఇచ్చిన తొలి రాష్ట్రం

**ఇందిరమ్మ రాజ్యంలో సబ్బండ వర్గాలకు మేలు**

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**



**తుంగతుర్తి, జూన్ 24,(ప్రజా జ్యోతి):** రైతుల సాగు కార్యకలాపాలకు తొలకరిలో ముందుగానే భరోసా ఇచ్చిన తొలి రాష్ట్ర తెలంగాణ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. రైతు నేస్తం వేదికగా మంగళవారం హైదరాబాదులో జరిగిన రైతు భరోసా సంబరాలను మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా 9 రోజుల్లో రూ .9వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసిందని అన్నారు. ఆనాడు వైఎస్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు రుణమాఫీ చేస్తే నేడు రైతు బిడ్డ రేవంత్‌రెడ్డి రైతులకు అండగా ఉండి రుణమాఫీ చేశారని అన్నారు. ఈ పోరాటాల గడ్డ తుంగతుర్తిలో నా చెమట చుక్కలు ఉన్నాయని ఇంకా చెప్పు, ఈ ప్రాంతంలోని ఎస్సారెస్పీ కాల్వ బి.ఎన్.రెడ్డి చేసిన పోరాటం తోనే నీళ్లు పారాయని అన్నారు. రానున్న మూడున్నర సంవత్సరాలలో ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ దోపిడి చేసి అన్ని రంగాలను నిర్వీర్యం చేశాడని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకువెళ్లి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల అనురాధ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, తహసిల్దార్ దయానందం,మండల సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారి బాలకృష్ణ, ఏఈఓ సృజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్ధన్,పెద్ద బోయిన అజయ్, కొండరాజు, ఎనగందుల సంజీవ, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి,దాసరి శీను, తప్పట్ల శంకర్, కలకోట్ల మల్లేష్, కాసర్ల గణేష్, పులి సత్తమ్మ, మాచర్ల అనిల్, రుద్ర రామచంద్రు, చిలకల వెంకన్న, మంగళపల్లి నాగరాజు,బొంకూరి నాగయ్య, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి కలసి న నాగారం పూర్వ విద్యార్థులు.

**నాగారం జూన్ 24 ప్రజా జ్యోతి.** మాజీ మంత్రివర్యులు తాజా సూర్యాపేట సభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి విదేశీ పర్యటము ముగించుకుని సూర్యాపేటకు రావడం తో మంగళవారం నాగారం గ్రామం నుండి ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల పరిస్థితులను వివరించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో మౌలికసదుపాయాలు (మరుగుదొడ్లు, పెయింటింగ్ ఫెన్సింగ్) ఇతర పనులు చేపట్టాలని పూర్వ విద్యార్థుల విన్నవించగా మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి గారు స్పందించి, ఒక మంచి కార్యక్రమాన్ని



చేపట్టారు అని,దానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇస్తూ మూడు రోజుల్లో నాగారం వచ్చి స్వయంగా అక్కడున్న పరిస్థితులను చూసి దానికి సంబంధించిన సొంత నిధులను కేటాయించి నేను పూర్వ విద్యార్థిగా నా యొక్క బాధ్యతగా నెరవేర్చుతానని అని అన్నారు.పార్టీలకు అతీతంగా, ప్రభుత్వ పాఠశాలను అందరం పరిరక్షించుకోవాలని కూడా సూచించారు. ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు చిప్పలపల్లి నాగార్జున కన్నెబోయిన శివకుమార్ కత్తుల వెంకన్న చిప్పలపల్లి చిరంజీవి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలి

**డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి**




**కోదాడ టౌన్, జూన్ 24 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉంటూ చదువు, క్రీడలపై దృష్టి సారించాలని డీఎస్పీ ఎం. శ్రీధర్ రెడ్డి అన్నారు. కోదాడ పట్టణ పరిధి కొమరబండ శివారులోని తేజ విద్యాలయంలో మంగళవారం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ అనర్ధాలు అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సమాజంలో మంచి వ్యక్తిగా ఎదగాలంటే మంచి అలవాట్లు అలవాల్చుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మత్తుతో అనేక అనర్ధాలు ఉన్నాయని, వాటితో ఎంతో మంది జీవితాలు పాడైపోయినట్లు తెలిపారు. విద్యార్థులు ఇంట్లో, పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించి వారిలో పరివర్తనకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ రజిత రెడ్డి, అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్, ఐసిపిస్ ఆధ్వర్యంలో

**కిషోర బాలికలకు అవగాహన సదస్సు**




**దేవరకొండ, జూన్ 24(ప్రజా జ్యోతి ) ఐసిడిఎస్ మరియు ఐసిపిస్ ఆధ్వర్యంలో** మిషన్ వాత్సల్య పథకంపై మంగళవారం దేవరకొండలోని బాలికల గురుకుల పాఠశాలలో కిషోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది అంజలి, సూపర్వైజర్ రాధ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలు 18 సంవత్సరాలు నుండి వరకు పెళ్లి చేసుకోకూడదని, బాల్య వివాహం, మేనరిక వివాహాలు వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. సేఫ్ టచ్ ఆన్ సేఫ్ టచ్, పోషకాహార లోపం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు, కిషోర బాలికలు మొబైల్ వాడటం వల్ల కలిగే అనర్ధాలు గురించి వివరిస్తూ వాటి నివారణకై తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నేటి సమాజంలో బాలికలకు విద్య ఆవశ్యకత గురించి వివరించారు. కిషోర బాలికలలో యుక్త వయసులో వచ్చే మార్పుల గురించి వివరించడం జరిగింది. కిషోర్ బాలికలు అత్యవసర సమయంలో చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ ను సంప్రదించాలని, ఐసీపీఎస్ చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్లు 1098,181,100 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణి, టీచర్స్, అంగన్వాడీ టీచర్లు, పాఠశాల సిబ్బంది, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# ధ్యానం ద్వారానే నాడీ మండల వ్యవస్థ శుద్ధి అవుతుంది



-ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత




**-బ్రహ్మర్షి తటపర్తి వీర రాఘవరావు హుజూర్ నగర్, జులై 24 (ప్రజా జ్యోతి):** ధ్యానం ద్వారానే నాడీ మండల వ్యవస్థ శుద్ధి అవుతుందని దాని ద్వారా సకల విధాలైన ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని బ్రహ్మర్షి తటపర్తి వీర రాఘవరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో జరిగిన ఉచిత ధ్యాన ఆత్మజ్ఞాన శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ధ్యానంలో కూర్చున్న సమయంలో అనేక విధాలైన ఆలోచనలన్నీ వస్తూ ఉంటాయని వాటన్నిటిని అధిగమించి శ్వాస మీదికే ధ్యాసను మరల్చుతూ ఉంటే క్రమక్రమంగా ఆలోచన రహిత స్థితి కలుగుతుందన్నారు. ఈ స్థితిలో అపారమైన విశ్వశక్తి వస్తుందన్నారు. దీనివల్ల నాడీ మండలం శుద్ధి జరిగి శరీరంలో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి మనిషి నిత్యజీవితంలో అనేక రకాలైనటువంటి సమస్యలతో సతమతమవుతున్నాడని అవి ఆర్థిక ఆరోగ్య శారీరక సమస్యలు కావచ్చు వీటన్నిటికీ కూడా పరిష్కార మార్గం ధ్యానమే అన్నారు. మానవునికి ప్రశాంతత లభిస్తే ఎంత కష్టమైన పని అయినా సులువుగా చేయగలడు అన్నారు. ప్రతి వ్యక్తి నిత్యజీవితంలో ఆచరించాల్సినటువంటిది ధ్యానం అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తిని గుర్తు చేసుకుని అంతా ఆరోగ్యంగా జీవించడానికి కావలసిన విషయాలు తెలుసుకొని ఆచరించాలన్నారు. మానవులు ఆనందమయంగా జీవించడానికి కావలసిన విషయాలను ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా మండపం కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గురువులు, పెద్దలు ఆరోగ్యపరంగా ఆచరించాల్సినటువంటి విషయాలను తెలియజేసినప్పుడు మనమంతా శ్రద్ధగా విని వాటిని పాటించినట్లయితే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రస్తుత కాలంలో ప్రతి వ్యక్తి ఏదో ఒక సమస్యతో సతమతమవుతున్నాడని వాటన్నిటికీ మానసిక ప్రశాంతత లేకపోవడం వల్లనే జరుగుతుందన్నారు. ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దాచేపల్లి పద్మ దయాకర్ రెడ్డి, వంకాయల పద్మావతి, వెంకటలక్ష్మి, లక్ష్మారెడ్డి, అరుణ, హనుమంతరావు, శోభ శ్రీ, రాంబాబు, శ్వేత, సరిత, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గ సంఘ బంధం కార్యక్రమం




**మునుగోడు: జూన్,24,ప్రజా జ్యోతి న్యూస్..** మునుగోడు మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయం లో మండలంలోని గ్రామ సంఘాలకు (సంఘబంధం) నూతన పాలకవర్గం సభ్యులు అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుంది ఈ కార్యక్రమానికి జిల్లా నుండి శేఖర్ రెడ్డి గారు హాజరు అయి సంఘా సభ్యులు అందరు కూడా ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలు అందుకోని ఆర్థికంగా అభివృద్ధి చేందలని తేలియజేసినారు అదే విధంగా ప్రతి చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు ప్రతి నెల మీటింగు నిర్వహించుకోని పొదుపు,అప్పులు సక్రమంగా చేసుకోవాలి పుస్తకాలు రాసుకోవాలి మీటింగు కు 100 హాజరు ఉండేలా చూసుకోవాలి గ్రామలలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమముల గురించి తెలిజేసినారు మరియు ద్వారా అందిస్తున్న పెసెన్స్ గురించి తెలిజేసినారు ఈ కార్యక్రమంలో బాస్కర్ , దాసరి మైసేశ్వరరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి పంతంగి రాధ, బోయపర్తి యాదమ్మ, శ్రీనివాసులు, అంజయ్య, శంకరయ్య, మల్లేశ్వరి, నాగలక్ష్మి, ఉమ, మండల సమాఖ్య అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్ రాణి, దుర్గ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పేదవాడు ఆత్మగౌరవాన్ని పెంచిన ఇంద్రమ్మ ఇండ్లు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన. ఇందిరమ్మ ఇండ్లు



**మునుగోడు: జూన్, 24, (ప్రజా జ్యోతి )న్యూస్..** మునుగోడు మండల కేంద్రంలోని ఐదు లక్షల రూపాయల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు గంగోరి గూడెం. కచలాపురం. రావి గూడెం. గ్రామాలలో నీ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజా గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు శంకుస్థాపన చేయడం జరిగింది ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ముగ్గు పోయించి శంకుస్థాపన చేయించడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు సద్వినియోగం చేసుకోవాలని నిర్ణీత సమయంలో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రభుత్వం ద్వారా అందించే ఐదు లక్షల రూపాయలు ప్రతి ఒక్క లబ్ధిదారుడు పొందాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు. ఎంపీడీవో విజయభాస్కర్. కచలాపురం మాజీ రామచంద్ర,రామ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు,గోపాగోని పాపయ్య.. శ్రవణ్, గణేష్ అశోక్,స్వామి,వెంకన్న,శవగొని మహేష్, గోపగోని మహేష్,గోపగోని స్వామి గోపగోని బాలరాజ్, తదితరులు,పాల్గొన్నారు..

## ఘనంగా రైతు భరోసా సంబరాలు

రైతుల కళ్ళల్లో ఆనందం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రైతు భరోసా సంబరాలు



**చింతలపాలెం జూన్ 24 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని చింతలపాలెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద ఇప్పటివరకు 1.49 కోట్ల ఎకరాలకు రైతు భరోసా నగదు జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని, కాంగ్రెస్ అంటేనే రైతుల పక్షపాతి అని అన్నారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. రైతు భరోసా నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ అవడంతో రైతులు సంతోషంగా ఉన్నారని. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల శ్రేయస్సు ముఖ్యమని మరొకసారి రుజువు చేసిందన్నారు. ఏకకాలంలో 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు. దేశంలో మరే పార్టీ కూడా రైతు శ్రేయస్సు కోసం ఇంత పెద్దమొత్తంలో డబ్బు ఖర్చు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం రైతుల అభివృద్ధి కోసం కట్టుబడిందని, ఇచ్చిన 6 గ్యారంటీ లను అతి తక్కువ కాలంలోనే అమలు చేసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసి మరొకసారి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి నిరూపించుకుందన్నరు. అనంతరం కేక్ కట్ చేసి రైతులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్, సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ బదిలీ.. ఆయన స్థానం లో జి. శ్రీనివాస్



**మిర్యాలగూడ, జూన్ 24, ( ప్రజాజ్యోతి ):-** మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ ను బదిలీ చేస్తూ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ టి కె శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 180 మంది కమిషనర్ల బదిలీల్లో భాగంగా ఈ బదిలీ జరిగింది. ఆయన స్థానంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో జాయింట్ కమిషనర్ గా పని చేస్తున్న జి. శ్రీనివాస్ ను మిర్యాలగూడ కమీషనర్ గా బదిలీ చేశారు. యూసుఫ్ గత ఫిబ్రవరి 2024వరకు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ గా పని చేసి మిర్యాలగూడకు వచ్చారు. ప్రస్తుతం బదిలీపై వెళ్లిన యూసుఫ్ కు ఎక్కడ పోస్టింగ్ ఇవ్వలేదు. డైరెక్టర్ కు రిపోర్టు చేయనున్నట్టు తెలిసింది. బదిలీ అయిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎండీ. ఇలియాస్,బిజెపి నాయకుడు చిలుకూరు శ్యాం, కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ రమేష్ నాయక్, ఎస్.ప్రవీణ్ లు ఆయనను శాలువాతో సన్మానించారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో లేకుంటే కఠిన చర్యలు

:కలెక్టర్ ఇలా త్రిపాఠి

నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ

ఆస్పత్రి సూపర్డెంట్ అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

మూడు కోట్ల వ్యయంతో నూతన ఆసుపత్రి భవన నిర్మాణం

**నకిరేకల్ జూన్ 25 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో కేంద్రంలోని క్రాంతి ఆసుపత్రిని మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేసారు ఆస్పత్రి సూపర్డెంట్ శోభారాణి అందుబాటులో లేకపోవడంతో పలు గదులకు తాళం వేసి ఉండటంవల్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఓపి ఏఎన్ సి అడ్మిషన్ అన్ని రకాల రిజిస్టర్ను పరిశీలించారు, ఫార్మసిస్ట్ క్యాజువాలిటీ పురుష మహిళా అత్యవసర వార్డులు మందులు నిలువ ఆస్పత్రిలో సమయపట్టిక తనికి చేసి మంగళవారం నాడు ఎంతమంది పేషెంట్స్ అడ్మిట్ అడ్మిషన్స్ అయ్యారని డ్యూటీ డాక్టర్ మమతను అడిగారు 31మంది అడ్మిట్ అయినట్లు కలెక్టర్ తెలిపారు అనంతరం మాట్లాడుతూ ఇది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాదని ఏరియా



ఆసుపత్రి అని ఎప్పుడు 24 గంటలు డాక్టర్లు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమర్జెన్సీ కేసులు వచ్చినప్పుడు వెంటనే వైద్యం అందించే విధంగా సిద్ధంగా ఉండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు కోట్ల రూపాయలు వెచ్చించి నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నదని దాన్ని సద్వినియోగం చేసుకున్న విధంగా సేవలు అందించాల్సిన బాధ్యత వైద్యులు సిబ్బందిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వై అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరద పాశం పోసిన మోతె గ్రామస్థులు.....

భక్తిశ్రద్ధలతో వర్షాలకోసం ప్రత్యేక పూజలు....



**మోతె జూన్ 24( ప్రజా జ్యోతి ):** ఈ ఏడాది వర్షాలు సకాలంలో పడకపోవడంతో వానాకాలం ఆలస్యం అయ్యి పంటల సాగు నిలిచిపోయింది. భయాందోళనలకు గురైన రైతులు. మోతె గ్రామంలోని మహిళ రైతులందరు వానలు రావాలని గ్రామ దేవత ఆలయం వద్ద వరద పాశం పోశారు.. (వానకు పాశం వేయడం అనే గ్రామీణ ఆచారం)ను నిర్వహించారు. పల్లె పెద్దలు, రైతు కుటుంబాల మహిళలు భక్తి శ్రద్ధలతో పాల్గొని, పూజలు చేశారు. పాటలతో వర్షానికి పిలుపు ఇచ్చారు. వానల కోసం గ్రామ దేవతల ఆశీస్సులు కోరుతూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు బొక్క పద్మ , కట్ల సునీత, దాసరి ఉమా,సురకంటి అలివేళమ్మ,పద్మ, భద్రమ్మ, మల్లీశ్వరి ,సత్యవతి, సుజాత, గడ్డం అంకమ్మ, మెట్టు లక్ష్మి బొడ్డు రమణ, రైతులు పాల్గొన్నారు...

# కిసాన్ సెల్ ఆధ్వర్యంలో రైతులు సంబరాలు.

-పటాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ

**మునగాల జూన్ 24 (ప్రజా జ్యోతి):**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు పెట్టుబడి సహాయం(రైతు భరోసా) లో భాగంగా రైతులకు ఎకరానికి 6000 చొప్పున రైతుల అకౌంట్లో జమ అయిన సందర్భంగా మండల కిసాన్ సెల్ ఆధ్వర్యంలో రైతులు సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే యన్.పద్మావతి రెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం గణపవరం క్రాస్ రోడ్లో టపాసులు కాల్చి రైతులు సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి బసవయ్య, మండల అధ్యక్షుడు నర్రా శీపాల్ రెడ్డి, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ



నాయకులు నల్లపాటి శ్రీనివాస్,ఉప్పుల జానకి రెడ్డి,కాసర్ల శ్రీనివాస్, కొమ్ము ఈదారావు, శెట్టి గిరి, పసుపులేటి గోపి,కాసర్ల వెంకట్, మండవ శ్రీనివాస్ ( ఆర్.ఎం.పి), సిరికొండ యాదగిరి, నాగేశ్వరరావు, సోమపంగు గోపి,మళోత్ మహేష్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

-ఎంఈఓ కి వినతి పత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ హుజూర్ నగర్ పట్టణ కమిటీ సభ్యులు



**హుజూర్ నగర్, జూన్ 24 (ప్రజా జ్యోతి): పట్టణంలో** ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలని హుజూర్ నగర్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు ఇందిరాల నరేష్ అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నాయకులు మీసాల వీరబాబు, ఇందిరాల నరేష్ మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ స్కూల్లో వివిధ కోర్సులు పేర్లు చెప్పి తల్లిదండ్రుల వద్ద పాఠ్య పుస్తకాలకు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, పాఠశాలలో స్టాల్ ఏర్పాటు చేసి పుస్తకాల అమ్మకాలు కొనసాగిస్తున్నారని వెంటనే అధికారులు స్పందించి స్టాళ్లను మూసివేయాలని కోరారు.ప్రతి పాఠశాల నోటీస్ బోర్డ్ లో ఫీజుల లిస్టు ఏర్పాటు చేసి ఈ పరిసర ప్రాంతాల్లో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకి 25 ఉచితంగా విద్య నీ అందించాలి కోరారు. మండల విద్యాశాఖ అధికారి ప్రతి పాఠశాలను సందర్శించి అర్హత లేని ప్రైవేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు రామాల అనిల్, టౌన్ కమిటీ సభ్యులు రాజేష్, గోపి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల తర్వాత... తెరుచుకున్న సర్కార్ బడి...!


**మిర్యాలగూడ రూరల్, జూన్ 24,( ప్రజాజ్యోతి ):-** విద్యార్థులు లేక రెండేళ్లుగా మూతబడిన సర్కారు బడి ఈ విద్యా సంవత్సరం పదిమంది విద్యార్థులతో తిరిగి తెరుచుకుంది మిర్యాలగూడ మండలం రుద్రారం ప్రాథమిక పాఠశాలను పదిమంది విద్యార్థులతోమంగళవారం మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ ప్రారంభించారు.గత రెండు సంవత్సరాలుగా ఈ పాఠశాలలో నమోదు శాతం సున్నా ఉండగా, పాఠశాలకు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించడం జరిగిందనీ ఆయన తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు మధ్యాహ్న భోజనం పెట్టేందుకు మధ్యాహ్న భోజనఏజెన్సీ నినియమించామని ఆయనతెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కలిగి ఉన్నాయన్నారు. ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్ అందజేయడం జరుగుతుందన్నారు. మంచివిద్యార్హత కలిగినఉపాధ్యాయులు ఉన్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో



విద్యార్థులనుచేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు వేణుధర్ సి ఆర్ పి నరసయ్య, గ్రామ యువకులు, అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

## తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు

# రైతుల ఖాతాలో రైతు భరోసా కింద జమ






వ్యవసాయాన్ని పండుగ చేసి రైతును రాజు ను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

వరి పండించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో మొదటి స్థానం లో ఉంది

అధికారంలోకి మేము రాగానే వరిని కొంటామని చెప్పడమే కాకుండా సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇచ్చాము

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

సెక్రటేరియట్ వద్ద నిర్వహించిన రైతు విజయోత్సవ సంబరాలలో పాల్గొన్న ముఖ్యమంత్రి

చందుపట్ల రైతు భరోసా సంబరాలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జూన్ 24(ప్రజా జ్యోతి ప్రతినిధి)బీ నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చందుపట్ల రైతు వేదికలలో రైతు భరోసా సంబరాలలో రైతు వేదికలో రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించడం జరిగింది. వ్యవసాయ రంగాన్ని పండగ చేసి రైతులను రాజులు చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సెక్రటేరియట్ వద్ద మంగళవారం రైతు భరోసా సంబరాల్లో ఆయన మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ రైతు భరోసా కింద 9 రోజుల్లో 9000 కోట్ల రూపాయలకు 70 లక్షల మంది రైతులకు ఖాతాలలో జమ చేసాము. గత ప్రభుత్వము వదిలేసిన 7625 కోట్ల రైతుబంధు నిధులను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించామని అన్నారు. మొదటి సంవత్సరంలోనే 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ ఆగస్టు 15న రైతులకు చేసామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి వేసుకున్నట్లే అని వారిని కొనుగోలు చేయమని చెప్పారు. అధికారంలోకి మేము రాగానే వరిని కొంటామని చెప్పడమే కాకుండా సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇచ్చామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వరి పండించడంలో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో ఉందని రెండు కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించామని ధాన్యం అమ్మిన రైతులకు 48 గంటల్లోనే డబ్బులు చెల్లించామని తెలిపారు. గత ప్రభుత్వము రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసిన రాష్ట్రాన్ని సంక్షేమ దిశగా తీసుకెళ్తున్నామని గత ప్రభుత్వం రైతుల పేరుపై అప్పు చేయడమే గాక భూములను అమ్మడం లక్షల కోట్ల రూపాయల కాళేశ్వరం పై ఖర్చుచేసి గత ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ ఆఖరి శ్రీమంతుడుగా ప్రజలను దరిద్రులుగా తయారు చేశారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర బోనస్ సోలార్ పంప్ సెట్లు మద్దతు ధర ఇచ్చిన ఘనత తమదేదని ఒక సంవత్సరంలోనే వ్యవసాయంపై నాలుగు లక్షల వేల కోట్ల రూపాయల ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వం తమదని తెలిపారు రైతులను రాజును చేయాలని వ్యవసాయాన్ని పండుగ చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం ఈ ఒక్క ప్రాజెక్టు చేపట్టలేదని గోదావరి జలాలలో తెలంగాణకు అన్యాయం చేసింది ఒకరోజు గోదావరి మరో రోజు కృష్ణ అసెంబ్లీలకు చర్చకు రమ్మని సవాలు విసిరారు మనకు చర్లపై చర్చకు రావాలని ఎందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు పోయే రోజుల్లో రాజీవ్ యో వికాసమే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. రైతులకు వ్యవసాయ కూలీలకు మేలు చేసే విధంగా రైతుల రుణమాఫీ కింద 21 వేల కోట్లు ఇచ్చామని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తున్నామని గత ప్రభుత్వాన్ని పథకాలు ఆపేసిందని తమ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని చేపట్టాము అని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం ఇంత సాహసోపేత కార్యక్రమం చేయలేదని తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాల్లో జమ చేశామని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేస్తున్న అభివృద్ధిని ఇతర రాష్ట్రాల పాలకులు మన రాష్ట్రంకు పరిశీలనకు వస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, వ్యవసాయ అధికారి శ్రవణ్, ఆర్డీవో వై అశోక్ రెడ్డి, తహసిల్దార్ జహీరుద్దీన్, మాజీ ఎంపీటీసీ,సరిత వ్యవసాయ అధికారి జానీమియా, తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికా దాడిని నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మ దహనం




**మిర్యాలగూడరూరల్, జూన్ 24,(ప్రజాజ్యోతి):** ఇరాన్ పై అమెరికా దాడిని నిరసిస్తూ మంగళవారం వామపక్షాల ఆధ్వర్యంలో మండలంలోనియాద్గార్పల్లి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ లు మాట్లాడుతూ ఇరాన్ లో అణుబాంబులు ఉన్నా యనే సాకుతో అమెరికా ఇరాన్ నిక్షేపాలపై, సంపద పై దాడులు చేస్తున్నదని ఆరోపించారు. అమెరికా ఇంటలిజెన్స్, నిఘా వర్గాలు స్పష్టంగా అణు బాంబులు లేవని చెప్పినప్పటికీ ట్రంప్ కావాలని, తమఆధిపత్యం కోసం ఇరాన్ పై యుద్ధం చేస్తున్నాడని విమర్శిం చారు. ప్రపంచంలో ప్రస్తుత జరుగుతున్నపరిణామాలు చూస్తే మూడవ ప్రపంచ యుద్ధం వచ్చేలా ఉన్నదన్నారు. యుద్ధాల వలన ప్రాణ, ఆస్తి, సంపద నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధం వలన నిత్యవసర వస్తువులు, చమురు ధరలు పెరుగుతాయని వీటి ప్రభావం సామాన్యు లపై పడుతుందన్నారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని యుద్ధాలను ఆపాలని, శాంతిని నెలకొల్పాలని కోరారు. ట్రంప్ వైఖరి నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలోఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్ట య్య, సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సీపీఐ జిల్లా సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రవి నాయక్, పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, సీతారాములు, వరలక్ష్మి, పరుశురాములు, రొండి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు సంబరాలు

పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 24, (ప్రజాజ్యోతి) :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రైతు సంబరాలు నిర్వహించింది. స్థానిక చౌరస్తాలో పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తొమ్మిది రోజులుగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేసి రైతులకు సహాయపడిందన్నారు. వ్యవసాయాన్ని రైతులు పండగలా చేసుకోవాలని కోరారు. రైతు పెట్టుబడికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీను నాయక్, నాయకులు గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, దోనూరు జయపాల్ రెడ్డి, ఉప్పల లింగస్వామి, కుక్కల నరసింహ, కొండేటి నరసింహ, లోడే రఘు, రాచకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులంతా రైతు వేదికలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు తిలకించారు. మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులు హైదరాబాదుకు వెళ్లి ముఖ్యమంత్రి రైతు సాంబరాల సభలో పాల్గొన్నారు.

## రాజేష్ ను పరామర్శించిన - కోమటిరెడ్డి



**చండూరు జూన్ 24 ( ప్రజా జ్యోతి):** తుంగతుర్తి నియోజకవర్గం లో అక్రమ మట్టి దందాను ప్రశ్నిస్తున్న యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కప్పల రాజేష్ పై అడ్డ గూడూరు మండల కేంద్రంలో ఈనెల 21 శనివారం రాత్రి దుండగులు దాడి చేశారు. ఈ దాడిలో గాయపడ్డ కప్పల రాజేష్ ను వనస్థలిపురం లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. దాడి విషయం తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి కప్పల రాజేష్ ను పరామర్శించారు. రాజేష్ తో పాటు నియోజకవర్గ నాయకులు దాడి జరిగిన తీరు ను రాజ్ గోపాల్ రెడ్డి కి

# రైతుల ఇంట పథకాల పంట...ఆనందం తో రైతుకు సంబరమే నంటా..!





**ఇచ్చిన మాట తప్పేది లేదని నిరూపించిన కాంగ్రెస్ సర్కార్**
**రైతును రాజును చేసే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి**
**మొన్న 2 లక్షల రుణమాఫీ, నేడు రైతు భరోసా పెట్టుబడి**
**రైతు సంబరాలలో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

**మిర్యాలగూడ, జూన్ 24,( ప్రజాజ్యోతి ):** ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ సర్కార్... రైతును రాజును చేసే లక్ష్యంతో ముందుకు దూసుకుపోతుందని, రైతుల ఇంటిలో రేవంత సర్కార్ పథకాల పంట పండుతుండగా... రైతులు ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ). మంగళవారం పల్లెపల్లెన రైతు సంబరాలు కార్యక్రమంలో భాగంగా దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలోని రైతు వేదికలో రైతులతో కలిసి సంబరాలు నిర్వహించారు. ముందుగా వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న వారు ముఖ్యమంత్రి సందేశాన్ని విన్నారు. అనంతరం రైతులతో కలిసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ వ్యవసాయం అంటే దండగ కాదు పండుగ అనే నిరూపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందన్నారు. రైతును రాజును చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన అతి తక్కువ సమయంలోనే దేశంలోనే మొట్టమొదటిసారిగా రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ఏకకాలంలో చేసి రైతు ప్రభుత్వంగా నిరూపించిందన్నారు. అదేవిధంగా రైతులకు పెట్టుబడి సహాయంగా ఎకరానికి 6,000 చొప్పున 9వేల కోట్లతో ప్రతి రైతు ఖాతాలో నగదు జమ చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకుందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రైతులందరికీ పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పగిడి రామలింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, రవితేజ, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా సామ్రాజ్య వాదుల దాడులను తీవ్రంగా వ్యతిరేకించండి

**వామపక్ష నేతల డిమాండ్**



**సూర్యాపేట టౌన్,జూన్ 24(ప్రజాజ్యోతి):**గత రెండు మూడు రోజులుగా ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ కు అండదండగా సాగిస్తున్న భయంకరమైన యుద్ధ దాడులను వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, ఎం సిపిఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య అన్నారు. మంగళవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇరాన్ పై అమెరికా దాడులను నిరసిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅమెరికా ఇజ్రాయిల్ యొక్క అనైతిక రెచ్చగొట్టే విధానం ద్వారా మొత్తం ఆసియా ఖండాన్ని యుద్ధ మంటల్లోకి నెట్టడమే కాకుండా ఈ యుద్ధోన్మాద చర్య ప్రపంచ శాంతికి కూడా విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఇజ్రాయులకు అండగా అమెరికా ఇరాన్ పై యుద్ధం కు దిగిందని మొత్తం ప్రపంచానికి తెలుసు. దఇజ్రాయిల్ ప్రపంచ శాంతి కాముకులను ప్రజలను ఐక్యరాజ్యసమితి, భద్రతామండలి తో సహా అన్ని అంతర్జాతీయ సంస్థలను అగౌరవపరచడం ద్వారా పాలిస్తీనీయన్ల ను ఊచకోత కోసి విధ్వంసం సృష్టించడమే కాకుండా మధ్య ప్రాచ్యం లోని అన్ని దేశాలను యుద్ధం లోకి నెట్టింది. దీనికి విరుద్ధంగా అమెరికా నిఘా విభాగం అధికారి తులసి గబ్బర్డ్ ఇరాన్ అనుబాంబు తయారు చేయలేదని ఈ సంవత్సరంలో మూడుసార్లు ప్రకటించారు. ఆ సామర్థ్యం ఇరానుకు లేదని అన్నారు. ఐఏఈఏ ( అంతర్జాతీయ అణుశక్తి) ఇరాన్ ఎటువంటి అనుబాంబులను తయారు చేయడం లేదని దాని అన్ని అణు విద్యుత్ ఉత్పత్తి సౌకర్యాల తనిఖీ లో అన్ని విధాలుగా సహకరిస్తుందని ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రేసి మూడు రోజుల క్రితం అన్నారు. ఇరాన్ అను ఆయుధాల వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్ పి టి ) పై కూడా అనుబాంబులను తయారు చేయనని ఇరాన్ హామీ ఇచ్చింది కానీ అన్ని న్యాయ సూత్రాలను ఐక్యరాజ్యసమితిని, భద్రతా మండలిని ధిక్కరించి అమెరికా చేస్తున్న యుద్ధ దాడులను భారత ప్రభుత్వం దృఢంగా నిలబడి వ్యతిరేకించాలి. ప్రపంచశాంతికాముకులందరినీ ఏకం చేసి అమెరికా యుద్ధోన్మాదాన్ని నివారించాలని వామపక్ష పార్టీలు కోరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, ములకలపల్లి రాములు, కోట గోపి, సిపిఐ నాయకులు సృజన, ఎల్లవుల రాములు, బూర వెంకటేశ్వర్లు, అనంతుల మల్లేశ్వరి, ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు, సృజన, న్యూ డెమొక్రసీ జిల్లా నాయకులు గంట నాగయ్య, పోలేబోయిన కిరణ్, కొనుకుంట్ల సైదులు, బొడ్డ శంకర్, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు గొడ్డలి నరసన్న పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట రూరల్, జూన్ 24(ప్రజాజ్యోతి):**సూర్యాపేట మండలం బాలెంల సమీపంలోని అరవిందాక్ష ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్,పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులతో పాటు హెల్త్ సూపర్వైజర్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులలో ఖాళీలు ఉన్నట్లు తెలిపారు.అర్హులైన మహిళ అభ్యర్థులు ఈనెల 30లోగా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీలో 55శాతం మార్కులు, నెట్ లేదా సెట్, కనీసం మూడు సంవత్సరాల బోధన అనుభవం ఉండాలని తెలిపారు. వచ్చే నెల 2న ఉదయం 10 గంటల నుండి డెమోలు నిర్వహించనున్నట్లు చెప్పారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్స్ 9398316225, 7995010681 లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## రైతు వేదికలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించిన రైతులు



**చిట్యాల జూన్ 25(ప్రజా జ్యోతి)**బీ రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయం 9వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ చిట్యాల పట్టణంలోని రైతు వేదికలో మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, ఎంపీఓ గిరిబాబు, సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, రైతుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు అడ్డగోలుగా



**మునుగోడు : జూన్, 24, (ప్రజా జ్యోతి) న్యూస్..** తెలుగు బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు మాదగోని నరేందర్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాలేజ్ లో గానీ స్కూల్ లో 80 శాతం కడితేనే విద్యార్థులకు ఐడి వస్తుందని చెప్పి కనీసం వాయిదాలలో చెల్లించే అవకాశం ఇవ్వకుండా తల్లిదండ్రులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఒక స్కూల్ గాని కాలేజీ లు మాత్రమే అనుమతి తీసుకుని స్కూల్.కాలేజీ లు నడుపుతున్న అధికారులు నిద్ర మత్తులో ఉండి పట్టించుకోవడం లేదన్నారు.రాష్ట్రంలో అని ప్రైవేట్ విద్యా సంస్థలు నడుపుతున్నారని అధికారులు నిబంధనలు ఉల్లంఘించి ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకోని అధికారులు ఇకనైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది

# జిల్లా కేంద్రంలో ప్రారంభమైన ఉమ్మడి నల్గొండ జిల్లా ఆదివాసి బునియాది కార్యకర్తల శిక్షణా

మనువాద సిద్ధాంతాన్నివ్యాప్తి చేస్తున్న బిజెపి,ఆర్ ఎస్ ఎస్ పార్టీలు

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 24(ప్రజాజ్యోతి):**బిజెపి ఆర్ఎస్ఎస్ లు దేశంలో మనువాద సిద్ధాంతాన్ని వ్యాప్తి చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అనచివేతకు పాల్పడుతున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రెడ్డి హాస్టల్ లో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సహకారంతో మాజీ ఎంపిపి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్ అధ్యక్షతన జరుగుతున్న ఉమ్మడి నల్గొండ జిల్లా ఆదివాసి బునియాది కార్యకర్తల శిక్షణా శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ లు మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాయని ప్రజల మధ్య చిచ్చు పెట్టి విభజించే విధానాన్ని అవలంబిస్తున్నాయని అన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని వర్గాలను సమానంగా ఆదరిస్తుందని, దళితులకు మైనార్టీలకు ఆదివాసీలకు కాంగ్రెస్ పార్టీలోనే రక్షణ లభిస్తుందని అన్నారు. ఆదివాసీల భూములను వారికి అప్పగించే విధంగా కాంగ్రెస్ పార్టీ అనేక చట్టాలను తీసుకొని వచ్చిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతం అని ఇందిరాగాంధీ గరీబి హటావో నినాదంతో పాటుగా భూసంస్కరణ చట్టం తీసుకువచ్చి లక్షలాది ఎకరాలని పేదలకు పంచారని ఆయన అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలే ఈనాడు దేశాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా నిలబడటానికి తోడ్పడ్డాయని అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో హయాంలో ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టము, భూసేకరణ నియంత్రణ చట్టం లాంటి చట్టాలను తీసుకొని వచ్చి పేదలకు రక్షణ కల్పించారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా సరే రాజ్యాంగ పరిరక్షణ కోసం పాల్పడుతుందని రాజ్యాంగ పరిరక్షణ కోసమే రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా 4400 కిమీ భారత్ జోడో చేపట్టారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుతూ సామాజిక సమైక్యతను దేశ సమగ్రతను కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంజారాల ఆరాధ్య



దైవం సంత్ సేవాలాల్ జయంతి ని ప్రభుత్వ సెలవుగా గుర్తించిందని, రాష్ట్రంలో నలుగురు ఎస్సీలు ఎస్టీలని, ట్రైకారగ చైర్మన్ తో పాటు కార్యదర్శి కూడా ఎస్టీలని, సింగరేణి ఎండిగా ఎస్టీకి చెందిన వ్యక్తిని నియమించారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పరిరక్షణకు కృషి చేస్తుందని కాబట్టి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసీ బంజారా బిడ్డలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను తెలుసుకోవాలని అందుకోసమే శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని ఇప్పటికే ఐదు జిల్లాలలో ఈ శిక్షణ పూర్తి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ జై బాపు జై భీమ్ జై జగత్ సిద్ధాంతాలే మనకి ఆధారమని కాంగ్రెస్ పార్టీ భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న పార్టీ అని, అహింసా మార్గంలో మహాత్మా గాంధీ స్వతంత్ర సాధనకు కృషి చేశారని రాజ్యాంగ నిర్మాతగా రాజ్యాంగ రచనకు అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీని నియమించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ కోటియా నాయక్ భూక్యా, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, ప్రోగ్రామ్ ఇంచార్జీ లింగం నాయక్, బాబు నాయక్, నాగేశ్వర్ నాయక్,శ్రీను,మల్లికార్జున్,శివ నాయక్,లపలవుర ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతితులు,నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్స్ డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలి



**చందూరు జూన్ 24 (ప్రజా జ్యోతి):** చందూరు మున్సిపల్ కేంద్రంలో 2 వ వార్డు ఎస్సీ కాలనీ హనుమాన్ టెంపుల్ గీతా హై స్కూల్ రోడ్ ఓవర్ స్పీడ్ తో ప్రతిరోజు ఇష్టానుసారంగా ఇసుక ట్రాక్టర్లు నడుపుతున్నారు. ఇండ్ల మధ్యన అధిక స్పీడ్ తో ఇసుక ట్రాక్టర్లు నడుపుతున్నారు. ఈ రహదారి చిన్న రహదారి అటు ఇటు ఇండ్లు ఉంటాయి. ఇంట్లో పిల్లలు ఎక్కువగా బయట ఆడుకుంటారు. ఎప్పుడు ఏమైతదో అని కాలనీ ప్రజలు భయపడుతున్నారు. ప్రతిరోజు విపరీతమైన శబ్దంతో అధిక స్పీడ్ తో ఇసుక ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్లపై పోలీసు యంత్రాంగం నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రధాన రహదారి గుండా వెళ్లేటట్టు చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## రైతు భరోసా సంబరాలు.. నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం



**నిడమనూరు, జూన్ 24(ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు మంగళవారం నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ఆధ్వర్యంలో నిడమనూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు భరోసా సంబరాలు జరుపుకున్నారు. జూన్ 16న మొదలుపెట్టి.. జూన్ 24న రైతులందరికీ అకౌంట్లో డబ్బులు జమ చేసినందుకు రైతు భరోసా సంబరాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం అంకతి సత్యం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల్లోనూ 9 వేల కోట్లలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది. ఇప్పటి వరకు రూ. 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతన్నలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణయ్య,పిసిసి డెలిగేట్ సభ్యులు ముంగి శివమారయ్య , వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి , ఉన్నం సత్యనారాయణ , మాజీ వైస్ ఎంపీపీ బైరెడ్డి వెంకట్ రెడ్డి, బొల్లం బాలయ్య ,పోలె రవి, చెరక శ్రీను, అయితేగోని మధు, మెరుగు శ్రీను, పూర రవి, జైపాల్ రెడ్డి , మోసాల శ్రీను, గుండెబోయిన శంకర్, శివ గొంగటి శ్రీను, రాజి రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సోదరులు ,తదితరులు, పాల్గొన్నారు

# ప్రజాపాలనలో రైతన్నలకు మేలు

పోచంపల్లిలో కాంగ్రెస్ రైతు సంబురాలు

– కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్

భూదాన్ పోచంపల్లి,

**జూన్ 24, (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రజాపాలనలో రైతన్నలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో కాంగ్రెస్ పట్టణ మండల పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రైతు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పోస్టర్లకు పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం తొమ్మిది రోజులుగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేసిందని, వ్యవసాయాన్ని రైతులు పండగలా చేసుకోవాలని కోరారు. రైతు పెట్టుబడికి ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి రుజువు



చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు బారత లవకుమార్ కాంగ్రెస్ నాయకులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.